దవాఖానలోనే ప్రసవం పొందాలి

మంచిర్యాల టౌన్, ఫిబ్రవరి 7 : ప్రతి ఒక్కరూ దవాఖానలోనే ప్రసవం పొందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్‌లో బుధవారం డీఎంహెచ్‌వో సుబ్బారాయుడుతో కలిసి వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, వైద్యాధికారులు, మాతా శిశు ఆసుపత్రి వైద్యులు, ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు, సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, ఫేస్ యాప్ ద్వారా హాజరు నమోదు చేయాలన్నారు. ఉదయం ఆసుపత్రిలో రోగులకు సేవలు అందించిన తర్వాతనే వారి పరిధిలోని గ్రామాలను సందర్శించాలని ఆదేశించారు. ఆరోగ్యకేంద్రం పరిధిలో గర్భిణుల వివరాలను తప్పనిసరిగా నమోదు చేయించాలని, సమయానుసారంగా వారికి పరీక్షలు చేయాలన్నారు. ఆశ, ఆరోగ్య కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ వారి వివరాలను వంద శాతం నమోదు చేయాలని, ఏ సమస్య తలెత్తినా రాత పూర్వకంగా తెలియజేయాల సూచించారు. ఈ సమావేశంలో జిల్లా దవాఖాన పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, ఆర్ఎంవో భీష్మ, మాతా శిశు దవాఖాన ఇన్‌చార్జి డాక్టర్ వేదవ్యాస్, ప్రోగ్రాం అధికారులు, వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

సాధారణ సర్వసభ్య సమావేశాలు

చెన్నూర్ టౌన్, ఫిబ్రవరి 7 : సమస్యల పరిష్కారంపై అధికారులు సత్వరమే స్పందించాలని ఎంపీపీ మంత్రి బాపు సూచించారు. ఎంపీడీవో సమావేశ మందిరంలో బుధవారం మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. జడ్పీటీసీ మోతె తిరుపతి, వైస్ ప్రెసిడెంట్ వెన్నపురెడ్డి బాపురెడ్డి, ఎంపీటీసీలు బొమ్మ పద్మ, నగావత్ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మండల కో-ఆప్షన్ మెంబర్ ఎండీ అంకూస్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో అజ్మత్ అలీ, ఏపీవో గంగాభవాని, సీడీపీవో మనోరమ, హార్టికల్చర్ అధికారి ఏ మహేందర్, ఏఈ ఎంబీఏ సరిత, ఐకేపీ ఏపీఎం ప్రమీల, ఎంఈవో రాధా కృష్ణమూర్తి, విద్యుత్ శాఖ ఏఈలు భాస్కర్, శ్రీనివాస్, పీహెచ్‌సీ ఎంవో కృష్ణ తేజ, పంచాయతీరాజ్ ఏఈ శివకుమార్, ఇరిగేషన్ ఏఈ చేతన్ పాల్గొన్నారు.

నెన్నెలలో..

నెన్నెల, ఫిబ్రవరి 7 : ఎంపీపీ రమాదేవీ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అనంతరం తాజా మాజీ సర్పంచ్‌లను సన్మానించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శ్యామల, ఎంపీడీవో వరలక్ష్మి, వైస్ ఎంపీపీ సుమలత, ఎంపీటీసీ తిరుపతి, కో-ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, సర్పంచ్‌లు, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేటలో..

దండేపల్లి, (లక్షెట్టిపేట) ఫిబ్రవరి 7 : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అన్నం మంగ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఫారెస్ట్, మిషన్ భగీరథ, ఎక్సైజ్ అధికారులు గైర్హాజరు కావడంతో వారిపై చర్యలు తీసుకోవాలని సభ్యులు తీర్మానం చేశారు. ఎంపీడీవో, జీపీ ప్రత్యేకాధికారులు ఉన్నారు.

విద్యార్థులకు అవగాహన

జన్నారం, ఫిబ్రవరి 7 : ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎంపీడీవో కార్యాలయంలో ఎన్డీఆర్ఎఫ్ బృందం టీం కమాండర్ బైటాన్‌సింగ్ ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు హెడ్‌కానిస్టేబుల్ గోవిందరావు అవగాహన కల్పించారు. ఎంపీడీవో అరుణారాణి, ఆర్ఐ బానుచందర్, ఎన్డీఆర్ఎఫ్ బృందం సభ్యులు, కరిమల, ఏఆర్ఎస్, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

ఉత్పత్తి, సంక్షేమానికి కృషి

మందమర్రి, ఫిబ్రవరి 7 : సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు ప్రజల సంక్షేమానికి అనేక పథకాలను అమలు చేస్తున్నదని మందమర్రి ఏరియా జీఎం మనోహర్ అన్నారు. ఏరియాలోని ఎంవీటీసీలో బుధవారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. తలసేమియా వెల్ఫేర్ సొసైటీ వినతి మేరకు శిబిరం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రవీందర్, సీఎంవోఏఐ అధ్యక్షుడు రమేశ్, ఎంవీటీసీ మేనేజర్ శంకర్, శిక్షణ ఆఫీసర్ అశోక్ కుమార్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యుడు కాసర్ల శ్రీనివాస్, తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్, ఎంవీటీసీ ఓవర్‌మన్ రఘువరణ్ పాల్గొన్నారు.

సమన్వయంతో పని చేయాలి

- గ్రామాల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి
- కలెక్టర్ బదావత్ సంతోష్

కాసిపేట : గట్రావ్‌పల్లిలో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

కాసిపేట, ఫిబ్రవరి 7 : ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో పూర్తిస్థాయిలో పనులు చేపట్టేలా ప్రత్యేక అధికారులు, పంచాయతీ అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ సూచించారు. కాసిపేట మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, సాలేగూడ, గట్రావ్‌పల్లి, దేవాపూర్ గ్రామాల్లో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండాలని, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎంఏ అలీం, ఏఈ వినయ్, వైద్యాధికారులు కిరణ్ కుమార్, శివప్రతాప్, ఝాన్సీ, కార్యదర్శులు కవిత, తనూజ, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

కన్నెపల్లి, ఫిబ్రవరి 7 : కన్నెపల్లి, భీమిని మండలాల్లో గ్రామసభలు నిర్వహించారు. రెబ్బెనలో అదనపు కలెక్టర్ రాహుల్ పాల్గొన్నారు. జజ్జరవెల్లిలో తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు, కన్నెపల్లిలో ఎంపీడీవో రాధాకిషన్, గ్రామసభలు నిర్వహించారు.

తాండూర్, ఫిబ్రవరి 7 : మండలంలోని అన్ని జీపీల్లో ప్రత్యేక అధికారుల ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీపీ పూసాల ప్రణయ్‌కుమార్, జడ్పీటీసీ సాలిగామ బానయ్య, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, గ్రామస్థాయి అధికారులు, కార్యదర్శులు, అంగన్‌వాడీ టీచర్లు, ఐకేపీ సీఏలు, మహిళా సంఘాల సభ్యులు, ఆశ కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

భీమారం, ఫిబ్రవరి 7 : మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామ పంచాయతీల్లో ప్రత్యేకాధికారులు గ్రామసభలు నిర్వహించారు. మహిళా సంఘాలు, యువజన సంఘాలు, గ్రామ పెద్దలు పాల్గొనగా, ప్రత్యేక పాలన గురించి వివరించారు. శానిటేషన్, మంచి నీరు సరఫరా, ఇతర సమస్యలను గుర్తించి ప్రణాళిక ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తహసీల్దార్ విశ్వంబర్, ఎంపీడీవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

కోటపల్లి, ఫిబ్రవరి 7 : ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలపై కోటపల్లి మండలంలోని 31 జీపీల్లో గ్రామసభలు నిర్వహించారు. ప్రత్యేకాధికారుల అధ్యక్షతన కార్యక్రమాలపై చర్చించారు. పంచాయితీలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తీర్మానించారు.

బెల్లంపల్లి రూరల్, ఫిబ్రవరి 7 : బూదాకలన్‌లో ప్రత్యేకాధికారి సీహెచ్ సుప్రజ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. పలు సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువచ్చి, పరిష్కరించుకోవాలని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పాయవేణి అంకు, నాయకులు పాయవేణి మల్లేశ్, కాంపెల్లి విశాల్, చింతపురి రఘు, కార్యదర్శి హరికృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ భీమయ్య, ఆశ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

జైపూర్, ఫిబ్రవరి 7 : మండలంలోని వివిధ గ్రామాల్లో ఎంపీడీవో సత్యనారాయణ అధ్యక్షతన గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గ్రామసభలు నిర్వహించారు. వారం పాటు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ప్రత్యేకాధికారులు, ప్రజాప్రతినిధులు పనులపై వివరించారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

దండేపల్లి, ఫిబ్రవరి 5 : మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రత్యేకాధికారుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. ఆయా చోట్ల నిర్వహించిన సమావేశాల్లో తహసీల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో మల్లేశ్, ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్, వివిధ గ్రామాల ప్రత్యేకాధికారులు, జీపీ కార్యదర్శులు, అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇసుక కొట్లాట..

- అధికారుల తప్పిదంతో ట్రాక్టర్ యజమానుల మధ్య గొడవ
- ఐదు రోజులుగా రీచ్ బంద్

నెన్నెల, ఫిబ్రవరి 7 : ఖర్జీ ఇసుక రీచ్ నుంచి ఇసుక తరలించే విషయంలో అధికారులు చేసిన తప్పిదం ట్రాక్టర్ యజమానుల మధ్య గొడవలకు దారితీస్తున్నది. ఇసుక ట్రాక్టర్లను మండలాల పరిధిలోకి తీసుకవచ్చి ఎక్కడి వారు అక్కడే తరలించాలని ఆదేశాలు ఇవ్వడంతో యజమానుల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఐదు రోజులుగా ఖర్జీ ఇసుక రీచ్ నుంచి తరలింపు నిలిచిపోయింది. దీంతో 350 ట్రాక్టర్లు, వంద మంది వరకుకూలీలు ఇండ్లకే పరిమితమయ్యారు. ఇప్పటికే సుమారు 200 ట్రిప్పుల ఇసుక బుక్ అయ్యింది. పనులు మొదలుపెట్టుకున్న వారంతా ఇసుక కోసం ఎదురుచూస్తున్నారు. ఈ రిచ్ ఏర్పాటు చేసినప్పుడు నియోజకవర్గం పరిధిలోని ట్రాక్టర్లు ఇసుక తరలించేందుకు మంచిర్యాల మైనింగ్ కార్యాలయంలో రూ.8500 చెల్లించి రిజిష్టర్ చేసుకున్నారు. ఎవరైనా ఇసుక బుక్ చేసుకుంటే వారి వివరాలను ట్రాక్టర్ యజమానికి ఎస్ఎంఎస్ రూపంలో సమాచారం అందిస్తారు. అలా ఎస్ఎంఎస్ వచ్చిన ట్రాక్టర్ సమాచారం తీసుకుని రిచ్ నుంచి ఇసుక నింపుకొని సంబంధిత అడ్రస్‌లో అన్‌లోడ్ చేయాలి. ఇలా మూడేండ్లుగా ఇబ్బందుల్లేకుండా కాసిపేట, తాండూర్, నెన్నెల, బెల్లంపల్లి మండలాలకు ఇసుక బుక్ చేసుకుంటే తరలిస్తున్నారు. గతేడాది తాండూర్ మండలానికి చెందిన ట్రాక్టర్ యజమానులు, ఇసుక బుక్ చేసే దళారులు కొందరు అధికారులతో కుమ్మక్కై కేవలం తాండూర్ మండలంలో బుక్ అవుతున్న ఇసుకకు సంబంధించిన ఎస్ఎంఎస్‌లు అక్కడి ట్రాక్టర్లకే వచ్చేలా చేసుకున్నారు. అప్పుడు కూడా ట్రాక్టర్ యాజమానులు అధికారులతో గొడవలకు దిగారు. అయినా ఎవరూ పట్టించుకోలేదు. ఆ తర్వాత కాసిపేట ట్రాక్టర్ యజమానులు కూడా అలాగే చేసుకున్నారు. వారం కిందట బెల్లంపల్లికి చెందిన ఇసుక బుకింగ్ దళారులు, ట్రాక్టర్ యజమానులూ అలాగే చేయించుకున్నారు. దీంతో నెన్నెలకు చెందిన ట్రాక్టర్లకు ఒక్క ట్రిప్పు కూడా రావడంలేదు. ఎక్కడి వారు అక్కడే తరలించుకోవాలని, స్థానిక ట్రాక్టర్లకే సమాచారం ఇస్తామని మైనింగ్ అధికారులు ఆదేశాలు జారీ చేశారు. కాగా, ఈ విషయంలో రాజకీయ నాయకులు జోక్యం చేసుకొని నెన్నెల ట్రాక్టర్లకు ఇసుక తరలించకుండా అడ్డుకుంటున్నారని స్థానిక ట్రాక్టర్ యజమానులు ఆరోపిస్తున్నారు. పనులు లేక ఇండ్లకే పరిమితమయ్యామని కూలీలు, డ్రైవర్లు ఆవేదన చెందుతున్నారు. ఇసుక రీచ్ నెన్నెల మండలంలో ఉన్నా వేరే మండలాల ట్రాక్టర్లకు పర్మిషన్ ఇచ్చి, తమకు ఎందుకు ఇవ్వడంలేదని యాజమానులు అంటున్నారు. రాష్ట్రంలో ఏ రిచ్‌లో లేని నిబంధన ఒక్క నెన్నెలలోనే ఎందుకు పెట్టారని ప్రశ్నిస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత మైనింగ్ ఏడీ బాలు నాయక్‌ను ఫోన్ ద్వారా వివరణ కోరగా, ఆయన స్పందించలేదు.

కల్వర్టు నిర్మాణానికి భూమిపూజ

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే బొజ్జు పటేల్

జన్నారం, ఫిబ్రవరి 7 : పొనకల్ గ్రామ పంచాయతీలోని సినిమా హాల్ చౌరస్తా వద్ద ఆర్అండ్‌బీ ప్రధాన రోడ్డున రోడ్డులో కల్వర్టు నిర్మాణానికి రూ.3.80లక్షలతో పనులకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పనులు పొందిన కాంట్రాక్టర్ నాణ్యతతో పూర్తిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఏనుగు సుభాష్‌రెడ్డి, గుర్రం మోహన్‌రెడ్డి, మండలాధ్యక్షుడు ముజాఫర్ అలీఖాన్, ప్రధాన కార్యదర్శి మేకల మాణిక్యం, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రియాజొద్దీన్, రఫియుల్లా, హజర్, సోయల్, ఫసీయుల్లా, దుమల్ల రమేశ్, ఇందయ్య, ఎం రాజన్న, గంగన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం తీసుకోలేదు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత

బెల్లంపల్లి, ఫిబ్రవరి 7 : మృతి చెందిన ఏడోవార్డు మాజీ కౌన్సిలర్ యూసఫ్‌కు అందించే ఆర్థిక సాయాన్ని తాను తీసుకోలేదని మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేత స్పష్టం చేశారు. అందుకు సంబంధించిన ఆధారాలను మున్సిపల్ కార్యాలయంలో బుధవారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. బాధిత కుటుంబాలకు ఇచ్చే డబ్బు తీసుకునేంత చిల్లరదానిని కాదని స్పష్టం చేశారు. తనపై అనవసర ఆరోపణలు చేస్తే ఊరుకోనని హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు భూక్యా రామునాయక్, బండి ప్రభాకర్, గుజ్జ రవి, కొమ్ము సురేశ్, సూరం సంగీత, కీంశెట్టి సరిత తదితరులు పాల్గొన్నారు.

100 శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

హాజీపూర్, ఫిబ్రవరి 7 : పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు కృషి చేయాలని దొనబండ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మాండ్లు అన్నారు. ఇంగ్లిష్ నూతన బోధనా పద్ధతి విధానంపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించినందుకు ఆయనను ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో హాజీపూర్, మంచిర్యాల, నస్పూర్, జైపూర్, భీమారం, మందమర్రి మండలాల ఉపాధ్యాయులతో పాటు ఈఎల్‌టీఏ నాయకులు సత్తయ్య, సంపత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

హాజీపూర్, ఫిబ్రవరి 7 : రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకుడు అల్లాపూర్ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన పర్యటించారు. మండలంలో నిర్వహించిన బీజేపీ కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రఘునాథ్, హాజీపూర్ సర్పంచ్ జూపాక రాజేశ్వరీ, మండల అధ్యక్షులు గడ్డం స్వామి రెడ్డి, బొలిశెట్టి తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

రాజిరెడ్డి మృతి తీరని లోటు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 7 : రాజా విద్యానికేతన్ పాఠశాల వ్యవస్థాపకుడు, ట్రస్మా జిల్లా నాయకుడు సొల్లేటి రాజిరెడ్డి మృతి తీరని లోటని పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద బుధవారం ఆ పాఠశాల 2004-05 పూర్వ విద్యార్థులు మహా అన్నదానం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. ఎంతో మంది విద్యార్థులను ఉన్నతస్థాయిలో నిలిపిన ఘనత రాజిరెడ్డికే దక్కుతుందన్నారు.

ఎమ్మార్పీఎస్ కమిటీ

భీమారం, ఫిబ్రవరి 7 : ఎమ్మార్పీఎస్ భీమారం కమిటీని మండల ఇన్‌చార్జి సుద్దిళ్ల రాజాబాపు ఆధ్వర్యంలో బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆరెపల్లి రాజబాపుమాదిగా, ప్రధాన కార్యదర్శిగా తగరం దామోదర్ మాదిగా, ఉపాధ్యక్షుడిగా తగరం శ్రీనివాస్, గౌరవాధ్యక్షుడిగా సుందిల్ల మల్లేశ్ మాదిగను ఎన్నుకున్నట్లు జిల్లా ఇన్‌చార్జి గుండ థామస్ మాదిగా తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు గాలిపల్లి సత్యనారాయణ మాదిగా కమిటీని అడ్డుకోవడం తగదని పేర్కొన్నారు. మండల ఇన్‌చార్జి చెన్నూరి శ్రీనివాస్ మాదిగా, జలంపల్లి వెంకటేశ్ మాదిగా, తగరం రాజకుమార్ మాది తదితరులు పాల్గొన్నారు.

ఇసుక సీజ్

భీమారం, ఫిబ్రవరి 7 : ఎల్కేశ్వరం శివారు ప్రాంతంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుకను ఆర్ఐ స్రవంతి, ఏడీ మైనింగ్ టెక్నికల్ అసిస్టెంట్ విజయ సీజ్ చేశారు. 15 ట్రాకర్ల ఇసుకగా గుర్తించినట్లు వారు తెలిపారు. ఇసుకను ఆన్‌లైన్ ద్వారా కొనుగోలుకు పెట్టనున్నట్లు వారు పేర్కొన్నారు.

ఆర్థిక సాయం

మంచిర్యాలటౌన్, ఫిబ్రవరి 7 : మంచిర్యాల పట్టణంలోని హమాలీవాడకు చెందిన వీనంకి సాయిలు అకాల మృతి చెందగా, బాధిత కుటుంబానికి జిల్లా కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం రూ.10వేలతో పాటు 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు అందించారు. సాయిలు కొడుకు మణికంఠకు అందజేవారు. ఈ కార్యక్రమంలో కుమ్మరి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షుడు కొత్తపల్లి రమేశ్, నాయకులు పొడేటి సత్యం, తడికొప్పుల వెంకటేశ్, టీకే శ్రీనివాస్, వీనంకి ఓదెలు, చిలువేరు సంపత్, దుంపటి మల్లేశ్, దుపంటి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

రైలు కింద పడి ఆత్మహత్య

బెల్లంపల్లిరూరల్, ఫిబ్రవరి 7: బెల్లంపల్లి కన్నాల రైల్వేబ్రిడ్జి వద్ద హౌసింగ్‌బోర్డు కాలనీకి చెందిన కాదాసి సత్యనారాయణ (52) బుధవారం రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే హెడ్ కానిస్టేబుల్ సురేశ్‌గౌడ్ తెలిపారు. సత్యనారాయణ మద్యానికి బానిసవగా, కుటుంబంలో గొడవలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో మనస్థాపం చెందిన సత్యనారాయణ తిరుపతి నుంచి హిస్సర్ వెళ్లే హిస్సర్ ఎక్స్‌ప్రెస్ కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు వివరించారు.

డిగ్రీ కళాశాలలో ఉపన్యాసాలు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 7: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ కార్యక్రమాల్లో భాగంగా బుధవారం రసాయన, జంతు శాస్త్ర విభాగాల ఆధ్వర్యంలో వేర్వేరుగా ఉపన్యాసాలు నిర్వహించారు. ప్రిన్సిపాల్ టీఎస్ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో జంతు శాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీలత, లెక్చరర్ గోపాల్ పర్యవేక్షణలో చేపట్టారు. రసాయన విభాగంలో 'ఔషధ రసాయన శాస్త్రం భవిష్యత్ అవకాశాలు'పై ఉపన్యాసం నిర్వహించారు.

నియామకం

కాసిపేట, ఫిబ్రవరి 7 : కాసిపేటకు చెందిన ఏల్పుల అనిల్ కుమార్ యాదవ్ జిల్లా భారత యాదవ సమితి జిల్లా యూత్ ప్రెసిడెంట్‌గా ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షుడు దాసరి నగేశ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్ధి రమేశ్, జిల్లా అధ్యక్షుడు గౌర్ర తిరుపతి నుంచి నియామకపత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సందినేని సతీశ్, ఎలవేణి గంగన్న, ముస్కె రవికిరణ్, రవీందర్ పాల్గొన్నారు.

ముగిసిన వాలీబాల్ టోర్నీ

కాసిపేట, ఫిబ్రవరి 7 : గట్రావ్‌పల్లిలో రఘుపతిరావు చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు కొక్కిరాల సత్యపాల్ రావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నీ ముగిసింది. 16 జట్లు పాల్గొనగా, ఫైనల్ మ్యాచ్‌లో దేవాపూర్ జట్టు తుడుంగూడ జట్టుపై విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు వేముల కృష్ణ, నాయకులు సత్తార్, ఎంపీటీసీ పర్వతి మల్లేశ్, ఓసీపీ కాంట్రాక్ట్ యూనియన్ అధ్యక్షుడు అన్నం కుమార్, ఆదివాసీ నాయకులు కనక రాజు, నాయకులు రషీద్, జనార్దన్, భీంరావ్, అచ్యుత్‌రావు, జయరాం, షాకీర్, షకీల్ పాల్గొన్నారు.

బంద్ విజయవంతం చేయాలి

తాండూర్, ఫిబ్రవరి 7 : ఈ నెల 16న తలపెట్టిన భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాగాం రాజారాం పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో బంద్ చేపడుతున్నట్లు తెలిపారు. ఈ మేరకు మధ్యాహ్న భోజన కార్మికులు, హమాలీ సంఘం నాయకులు బుధవారం ప్రభుత్వ కార్యాలయాల్లో సమ్మె నోటీసు అందించారు. అనంతరం ఐబీలో వాల్ పోస్టర్ విడుదల చేశారు. సీఐటీయూ నాయకులు, మధ్యాహ్న భోజన కార్మికులు, హమాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

తాండూర్, ఫిబ్రవరి 7 : బోయపల్లి జీపీలోని సమస్యలను పరిష్కరించాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు కోరారు. ఈ మేరకు ప్రత్యేకాధికారి కిరణ్మయికి బుధవారం వినతిపత్రం సమర్పించారు. ఎస్సీ, ఎస్టీ కాలనీలో సమస్యలను ప్రత్యక్షంగా చూపించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని స్పెషల్ ఆఫీసర్ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-AII

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం
200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి
50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

మండలస్థాయిలో పోటీలు

తాండూర్ : విద్యార్థులతో ఉపాధ్యాయులు

మంచిర్యాల అర్బన్, ఫిబ్రవరి 7 : జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని ప్రైవేటు, ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో ప్రతిభ చూపిన ఆరు నుంచి పదోతరగతి తరగతి విద్యార్థులకు బుధవారం మండలస్థాయి పోటీలు నిర్వహించారు. 'సుస్థిర భవిష్యత్తు కోసం సైన్స్' అనే అంశంపై చిత్రలేఖనం, కవిత్వం, పాటలు, ఉపన్యాస విభాగాల్లో పోటీలు నిర్వహించారు. ఎంఈవో పోచయ్య, నోడల్ అధికారి మాళవిదేవి పరిశీలించారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక..

మండలస్థాయిలో నాలుగు విభాగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థుల పేర్లను ఎంఈవో ప్రకటించారు. చిత్రలేఖనంలో కే అక్షిత (9వ తరగతి, కేజీబీవీ మంచిర్యాల), కవిత్వంలో ఎం అఖిల(8వ తరగతి, గర్మిళ్ల ప్రభుత్వ హైస్కూల్), ఉపన్యాసంలో పీ వరుణ్ తేజ (10వ తరగతి, జడ్పీఎస్ఎస్(బాలుర), మంచిర్యాల), పాటల విభాగంలో బీ సాయి భార్గవి (7వ తరగతి, జడ్పీఎస్ఎస్(బాలికల), మంచిర్యాల) ఎంపికయ్యారని తెలిపారు. మండలస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఈ నెల 10వ తేదీన జిల్లాస్థాయి పోటీలు నిర్వహించి, ప్రథమ స్థానంలో నిలిచిన వారిని రాష్ట్రస్థాయికి పంపిస్తామన్నారు.

తాండూర్‌లో..

తాండూర్, ఫిబ్రవరి 7 : మండలంలోని తంగళ్లపల్లి జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు పోటీలు నిర్వహించారు. 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు. తంగళ్లపల్లి హైస్కూల్ హెచ్ఎం మల్లేశం న్యాయ నిర్ణేతరులుగా వ్యవహరించారు. చిత్రలేఖనంలో కే తహాస్య రాఘవి (8వ తరగతి, విద్యాభారతి హైస్కూల్), కవితల పోటీల్లో ఎల్ హసిత(6వ తరగతి, కేజీబీవీ తాండూర్), పాటల పోటీల్లో హర్షిత (9వ తరగతి, జడ్పీహెచ్ఎస్ అచ్చలాపూర్), ఉపన్యాస పోటీల్లో బీ హర్షిత (7వ తరగతి, జడ్పీహెచ్ఎస్ అచ్చలాపూర్) ప్రతిభ చూపగా, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి, మాదారం శ్రీ ఇంక్లైన్ హైస్కూల్ హెచ్ఎంలు మధుసూదన్, విద్యాసాగర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కాసిపేటలో..

కాసిపేట, ఫిబ్రవరి 7 : కాసిపేట ఉన్నత పాఠశాలలో మండల నోడల్ అధికారి రాథోడ్ రమేశ్ ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. పాటల పోటీలోల మల్కేపల్లి ఆశ్రమ విద్యార్థి ఆత్రం అరుణ్, ఉపన్యాసంలో ముత్యంపల్లి పాఠశాల విద్యార్థి బింధు ప్రియ, చిత్రలేఖనంలో దేవాపూర్ పాఠశాల విద్యార్థి తానియ, కవితల పోటీలో ముత్యంపల్లి విద్యార్థి మహేశ్ విజేతలుగా నిలిచారు. జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు నోడల్ ఆఫీసర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు సాంబమూర్తి, సుధాకర్ నాయక్, సమన్వయ కర్త రమణారెడ్డి, ఉపాధ్యాయులు శాంకరి, వేములవాడ రమేశ్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 7 : శ్రీరాంపూర్ ఏరియా ఓసీపీపై ప్రాజెక్టు ఆఫీసర్ పురుషోత్తంరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం నిర్వహించారు. సంస్థ లక్ష్యాలు, ఉత్పత్తి, రక్షణ, సంక్షేమంపై ప్రాజెక్టర్ ద్వారా కార్మికులకు అవగాహన కల్పించారు. వారితో రక్షణ సూత్రాలు పాటిస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రఘుకుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, మేనేజర్ విజయ్‌కుమార్, ఏజీఎం చంద్రశేఖర్‌రెడ్డి, డీవైజీఎం అరవిందరావు, చిరంజీవులు, ఏఎస్‌వో శ్రీధర్‌రావు, శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ శ్రీధర్‌రావు, ఎస్ఈ కిరణ్‌కుమార్, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్, మేనేజర్ సుధీర్ జక్కులవార్, పిట్ కార్యదర్శి సత్తయ్య, సీనియర్ పీవో శంకర్ పాల్గొన్నారు.

కాసిపేట గనిపై..

కాసిపేట, ఫిబ్రవరి 7 : మందమర్రి ఏరియా కాసిపేట-2 ఇంక్లైన్ గనిలో జీఎం, కమిటీ చైర్మన్ మనోహర్, ఎస్‌వోటూజీఎం, కన్వీనర్ రాజేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో మల్టీ డిపార్ట్‌మెంటల్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేశ్, కేకే గ్రూప్ ఏజెంట్ రాందాస్, సీఎంవోఏఐ అధ్యక్షుడు పైడిశ్వర్, ఏజీఎం నాగరాజు, డీజీఎంలు ఆర్‌వీఎస్‌కే ప్రసాద్, రాజన్న, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, గ్రూప్ ఇంజినీర్ రాంప్రసాద్, గని మేనేజర్ లక్ష్మీనారాయణ, ఉద్యోగులు పాల్గొన్నారు.

అటవీ ఉత్పత్తులను దళారులకు అమ్మొద్దు

జన్నారం, ఫిబ్రవరి 7 : కొలాం, తోటి కులాలకు చెందన వారు స్వయంగా సేకరించిన అటవీ ఉత్పత్తులను దళారులకు అమ్మొద్దని, నేరుగు మార్కెట్‌ల్లో అమ్ముకోవాలని హైదరాబాద్‌కు చెందిన ఎన్‌జీవో సభ్యుడు వసంతరావు వివరించారు. మండల కేంద్రంలోని ఐకేపీ కార్యాయంలో బుధవారం 200 మంది అదివాసీ మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీటీడీవో గంగారాం, ఎన్‌జీవో విఠల్‌రావు, ఏపీఎం బుచ్చన్న, కొలాం, తోటి కులాల మహిళలు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగులకు వైద్య సౌకర్యం

మందమర్రి, ఫిబ్రవరి 7 : మందమర్రి ఏరియాలోని కేకే ఓసీపీ కాంట్రాక్టు ఉద్యోగులకు యాజమాన్యం వైద్య సౌకర్యం కల్పించింది. ఈ మేరకు గని ఆవరణలో బుధవారం పీవో రమేశ్, మేనేజర్ వీరయ్య వైద్య పుస్తకాలను అందజేశారు. కాంట్రాక్టు ఉద్యోగులు అనారోగ్యానికి గురైనప్పుడు, అనుకోని ప్రమాదాల్లో గాయపడినప్పుడు సింగరేణి దవాఖానలో చికిత్స పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో కుశ్వా, పిట్ కార్యదర్శి కుమార స్వామి, బ్లాస్టింగ్ ఇన్‌చార్జ్ రమేశ్, సంక్షేమాధికారి సందీప్, స్టాఫ్ ఇన్‌చార్జి గోపతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మందమర్రిలో విషాదం

స్వాగత్ (ఫైల్)

మందమర్రి, ఫిబ్రవరి 7 : మేడారం జాతరకు వెళ్లిన యువకుడు స్వాగత్, మంగళవారం జంపన్న వాగులో పడి మృతిచెందగా మందమర్రిలో విషాదం నెలకొన్నది. పట్టణంలోని 16వ వార్డు దీపక్ నగర్ కాలనీకి చెందిన పోలవేని వాణి-లక్ష్మణ్ కొడుకు స్వాగత్. బంధువులతో కలిసి కుటుంబ సభ్యులు మంగళవారం మేడారం జాతరకు వెళ్లారు. మొక్కులు తీర్చుకున్న అనంతరం జంపన్న వాగు సమీపంలో బస చేశారు. బంధువుల పిల్లలతో కలసి స్వాగత్ వాగులో ఈతకు వెళ్లాడు. అందరూ తిరిగి రాగా, స్వాగత్ కనిపించలేదు. కుటుంబ సభ్యులు అక్కడి అధికారులకు ఫిర్యాదు చేయగా, రెస్క్యూ బృందాలతో గాలింపు చేపట్టారు. జంపన్న వాగులో మూలన మడుగులో స్వాగత్ మృతదేహం లభించింది. కుటుంబ సభ్యులు, బంధువుల ఫిర్యాదుతో అక్కడి పోలీసులు పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం నిమిత్తం ములుగు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. బుధవారం సాయంత్రం మృతదేహాన్ని మందమర్రికి తీసుకు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

అక్రమ కట్టడం కూల్చివేత

బెల్లంపల్లి రూరల్, ఫిబ్రవరి 7 : బెల్లంపల్లి మండలం కన్నాల జీపీ పరిధి మిషన్ భగీరథ కార్యాలయ సమీపంలోని 134 సర్వే నంబర్‌లో అక్రమ నిర్మాణాలను బుధవారం బెల్లంపల్లి మున్సిపల్, రెవెన్యూ అధికారులు పోలీసుల సహకారంతో కూల్చివేశారు. నూతనంగా సివిల్ కోర్టు, జడ్జి నివాస భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. కన్నాల పరిధిలో ప్రభుత్వ భూములు స్థానిక నాయకుల అండదండలతో గత కొంతకాలంగా కబ్జాలకు గురవుతూనే ఉన్నాయి. గతంలో పలువురి ఫిర్యాదుల మేరకు కట్టడాలను కూల్చివేసినప్పటికీ మళ్లీ కట్టడాలకు తెగబడుతున్నారు. కన్నాల, లక్ష్మీపూర్ ప్రాంతాల్లోని ప్రభుత్వ భూముల్లో చేపట్టిన నిర్మాణాలను పలుమార్లు అధికారులు కూల్చివేసినా అదే ప్రాంతాల్లో భవన నిర్మాణాలు ఊపందుకుంటున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని, అక్రమ నిర్మాణాలపై కొరఢా ఝుళిపించి, కబ్జాలకు పాల్పడే వారిపై కఠినంగా వ్యవహరించాలని పలువురి నుంచి అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

విద్యార్థులకు రక్త పరీక్షలు

తాండూర్, ఫిబ్రవరి 7 : ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా తంగళ్లపల్లి జడ్పీహెచ్ఎస్‌లో బుధవారం 8వ నుంచి 10వ తరగతి విద్యార్థులకు వైద్యులు రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల హిమోగ్లోబిన్ నమోదు చేసుకున్నారు. తక్కువగా ఉన్న వారి వివరాలు ప్రత్యేకంగా నమోదు చేసుకొని, వారి వివరాలను తల్లిదండ్రులకు, మండలస్థాయి ఆరోగ్య సిబ్బందికి వివరించారు. పాఠశాల హెచ్ఎం ఎన్ మల్లేశం, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది పాల్గన్నారు.

మట్టి తరలిస్తున్న ట్రాక్టర్లు, జేసీబీ సీజ్

కన్నెపల్లి, ఫిబ్రవరి 7 : కన్నెపల్లి మండలంలోని సబ్‌స్టేషన్ ప్రాంతంలో అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు, జేసీబీని బుధవారం ఆర్ఐ కిషన్‌రావు సీజ్ చేశారు. సంఘటనా స్థలానికి చేరుకొని, వాటిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

జాతీయ సైన్స్ దినోత్సవం

దండేపల్లి, ఫిబ్రవరి 7 : దండేపల్లి ఎమ్మార్సీ కేంద్రంలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. వివిధ పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొని ప్రదర్శనలు ఇచ్చారు. ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీలు ఉగ్గె రమేశ్, గరిగె నర్సయ్య, ఇప్ప సురేందర్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రమాబాయి అంబేద్కర్ జయంతి

దండేపల్లి (లక్షెట్టిపేట), ఫిబ్రవరి 7 : లక్షెట్టిపేట మండలం మోదెల గ్రామంలో రమాబాయి అంబేద్కర్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు తొగరి రాజు, అల్లంపెల్లి రమేశ్, సంఘ నాయకులు దమ్మనారాయణ, చిన్నన్న, లింగన్న, ప్రేంసాగర్, కుమార్, సందీప్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.